తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
19.01.2025 | పేజీలు : 08
Follow :

## గ్రామసభల ద్వారా

# లబ్ధిదారుల ఎంపిక

**పాలకుర్తి మండలం జిడినగర్‌లో పర్యటించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**యైటీంక్లయిన్ కాలని (పాలకుర్తి) (జనంసాక్షి):** గ్రామ సభల ఆమోదం తోనే ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు కార్యక్రమాలకు తుది అర్హుల జాబితాను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలం జీడి నగర్ గ్రామంలో జరుగుతున్న రేషన్ కార్డ్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పథకాలకు లబ్ధిదారుల ఎంపిక సర్వే త్వరగా పూర్తి చేసి గ్రామ సభలలో రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామసభల ఆమోదంతోనే తుది అర్హుల జాబితా రూపొందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యంకాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. 2023-24 సంవత్సరంలో ఉపాధి హామీ కింద 20 రోజులు పని చేసి ఎటువంటి భూమి లేని రైతు కూలీల కుటుంబాలను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొదటి దశలో అత్యంత పేదలకు అవకాశం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జ్యోతి, ఎంపిడిఓ పూర్ణచందర్ రావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక బాధ్యతలో సింగరేణి ఎల్లప్పుడూ ముందుంటుంది

### ఏరియా జీఎం బండి వెంకటయ్య

**యైటీంక్లయిన్ కాలని జనవరి 18 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత కాకుండా పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కోసం సింగరేణి సంస్థ ఎప్పుడు సామాజిక భాద్యతగా ముందుంటుందని జీఎం బండి వెంకటయ్య అన్నారు. శనివారం పెంచికల్ పేట్‌లో ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారభించి మాట్లాడారు. ఆర్జీ-2 ఏరియా వకిల్‌పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత కాకుండా పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కోసం సింగరేణి సంస్థ ఎప్పుడు సామాజిక భాద్యతగా ముందుంటుందని, అందులో బాగంగానే ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పెంచికల్ పెట్ గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటుజీఎం ఏం.రాముడు, పెంచికల్ పెట్ గ్రామ కార్యదర్శి తిరుపతి, డిజిఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, డాక్టర్ మహిపాల్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, పర్యావరణ అధికారి వేణు, ప్యారా మెడికల్ సిబ్బంది, పెంచికల్ పెట్ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



కేకే మహేందర్ రెడ్డి

## బీఆర్ఎస్‌వి అసత్య ఆరోపణలు

**ముస్తాబాద్(జనంసాక్షి):** మండలానికి ముస్తాబాద్ .చీకోడు బదనకల్. గ్రామాలలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా 4 కోట్ల వరకు మంజూరైన పనులను ప్రారంభించారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, ఒకవైపు జరుగుతున్నాయి ఇది ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు ఇక్కడ ప్రాతినిథ్యం వహిస్తున్న ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారు అన్నారు. మొన్న ఈడి ఆఫీస్ వద్ద మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారు ఏ పరీక్షకైనా సిద్ధమా అంటూ సవాల్ విసరడం సిగ్గుచేటు అన్నారు ఇదే రేవంత్ రెడ్డి గతంలో మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు **మిగతా 2లో..**



## వాస్తవ కథనాల ప్రచురణలో

# ముందంజలో 'జనంసాక్షి'

**ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్.**

ఆర్మూర్, జనవరి 18(జనంసాక్షి): వాస్తవ కథనాలతో జనం సాక్షి దినపత్రిక ముందంజలో ఉందని ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆర్డీవో కార్యాలయంలో జనం సాక్షి నూతన క్యాలెండర్ 2025 ను ఆవిష్కరించారు.పరిశోధనాత్మకంగా, లోపాలను ఎత్తిచూపుతూ, ప్రజల సమస్యలను, నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. ప్రజలు ఎదుర్కొనే అనేక సమస్యలను ప్రభుత్వ, అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించేలా విశేష కృషి చేస్తుందని గుర్తు చేశారు.ఎటువంటి లాభాపేక్ష లేకుండా సమాజహితం కోసం జనం సాక్షి కృషి అభినందనీయ మన్నారు. భవిష్యత్తులోనూ మరింతగా ప్రజల పక్షాన, సమాజం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు ప్రభుత్వానికి బలమైన వారధిలా జనం సాక్షి కృషి చేస్తుందన్నారు.రోజు రోజుకు మరింత ఆదరణ పెరిగేలా కృషి చేయాలని కోరారు.ప్రజా సమస్యలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి తోడ్పాడేలా ఉండాలన్నారు.జనం సాక్షికి రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఆదరణ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ప్రతినిధులు చరణ్ గౌడ్,సతుపుతే శ్రీనివాస్, విన్సెంట్, గోజురి మైపాల్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు టీచర్ల సమస్యలు పరిష్కరిస్తా

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**ముస్తాబాద్ జనవరి 18 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రైవేట్ స్కూల్ టీచర్లతో సమావేశం అయినా ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావుకు మద్దతు ఇవ్వాలని ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల సమావేశం ట్రస్మా అద్వర్యం లో నిర్వహించటం జరిగినది . ఇట్టి సమవేశం లో స్వతంత్ర అభ్యర్తి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ పట్టభద్రుల హక్కుల గురించి పోరాడుతూ .మండలి లో మీ సమష్యలు ప్రైవేట్ టీచర్ల ను ఏ ప్రభుత్వంగానే పట్టించుకోవడం లేదు మీ సమస్యలు పట్టించుకోవాలంటే నన్ను మీ యొక్క ఓటు వసి నన్ను గెలిపిస్తే మీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. వినిపించడానికి నిరుద్యోగ గొంతుకనై పనిచేస్తానని కావున నా కు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులను అభ్యర్తించారు. ట్రస్మా మండల ప్రెసెడెంట్ పెద్దిగారి .శ్రీనివాస్ ,వివిద పాఠశాలల కరస్పాండెంట్లు ప్రకాష్ ,దొరగొల్ల బాలయ్య ,నరేశ్ , సుధా ,రాజు , మొదలగు ప్రైవేట్ టీచర్లు మహిళా టీచర్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు .



## ఎరువులను అధిక ధరలకు విక్రయించొద్దు

**నిజంసాగర్ జనవరి 18 (జనంసాక్షి)**

నిజంసాగర్ మండలంలోని పలు ఎరువుల దుకాణాలను శనివారం నాడు జిల్లా వ్యవసాయ అధికారులు తిరుమల ప్రసాద్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని మల్లూరు, అచ్చంపేట సొసైటీలలోని ఎరువుల నిలువలను పరిశీలించారు, అనంతరం గాయత్రీ షుగర్స్ ఫ్యాక్టరీ లో ఎరువుల నిలువలను **మిగతా 2లో..**



జనంసాక్షి



## స్టేట్ లెవల్ హ్యాండ్ బాల్ పోటీలకు 'సరస్వతి' విద్యార్థి

రామడుగు(జనంసాక్షి): రామడుగు మండలం వెలిచాలలోని సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌కు చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న బి.అక్షిత్ స్టేట్ లెవల్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రంలో డిసెంబర్ 24న జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అక్షిత్‌ను స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, పీఈటీ సాయిక్రిష్ణ అభినందించారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**ఏరియా సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య**



**యైటింక్లయిన్ కాలని (జనంసాక్షి):** మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆర్జీ-2 ఏరియా సేవా అధ్యక్షురాలు బండి వనజా వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 ఏరియా వకిల్‌పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద స్వయం ఉపాధి పొందే శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడంలో భాగంగా శనివారం కమ్యూనిటీ హాల్ పెంచికల్ పేట్ నందు ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత జుట్ బ్యాగ్ శిక్షణ శిభిరం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ఆర్జీ-2 ఏరియా సేవా అధ్యక్షురాలు వనజావెంకటయ్యలు హాజరై శిక్షణ శిభిరాన్ని ప్రారంభించారు.ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, లీలావతిరాముడు, గ్రామ కార్యదర్శి తిరుపతి, డిజిఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా॥ మహిపాల్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, పర్యావరణ అధికారి వేణు, ప్యారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళి



బోధన్(జనంసాక్షి): తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో గల బోధన్ నియోజకవర్గంలోని పెంటాకుర్దు, జాడి, ఎరాజ్ పల్లి గ్రామాలలో గల ఎన్టీఆర్ విగ్రహాలకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సినీ రంగంలో రారాజుగా వెలుగొందుతూ ప్రజలకు సేవ చేయాలన్న తపనతో సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలలకే అధికారంలోకి వచ్చిన మహోన్నత శక్తి ఎన్టీఆర్ అని అన్నారు . ఈ కార్యక్రమంలో బోధన్ అడహక్ కమిటీ కన్వీనర్ కోట గోపాల్ రెడ్డి, సిహెచ్ వి హనుమంతరావు, పావులూరి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు ఈశ్వర్రావు, సుబ్బారావు, రామారావు, శ్రీనివాసరావు,కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి,గంగారం, సత్యనారాయణ, రావెళ్ల శ్రీనివాస్, భాస్కర్, సాయిబాబా సూరిబాబు, మోహన్ రావు, సచిన్ పటేల్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమన సంఘం నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చేప్యాల వేణు మరణం సీపీఐకి తీరని లోటు

**మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**



చిగురుమామిడి, జనవరి 18(జనంసాక్షి):నవాబుపేట గ్రామ మాజీ సర్పంచ్ చేప్యాల వేణు గుండెపోటుతో మృతి చెందడం అత్యంత బాధాకరమని, ఆయన మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు.మండలంలోని సుందరగిరి, నవాబుపేట గ్రామాల్లో ఇటీవల కాలంలో మృతి చెందిన వారి కుటుంబాలను చాడ వెంకటరెడ్డి ,సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి లు పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ నవాబుపేట గ్రామంలో చెప్యాల వేణు చిన్న వయస్సు లో సర్పంచ్ అయ్యి గ్రామ అభివృద్ధి కోసం,ప్రజల కోసం పనిచేశారని,ఆయన తండ్రి సీపీఐ నాయకునిగా మంచి గుర్తింపు ఉన్న నాయకుడని,ఆయన సర్పంచ్ గా పనిచేస్తూ తన సామాజిక వర్గం బి.సి ల హక్కుల కోసం హైదారాబాద్ లో జరిగిన సమావేశం కు వెళ్లి వస్తూ గుండెపోటుతో మృతి చెందారని, అనంతరం వేణు గ్రామ సర్పంచ్ గా ఎన్నికయ్యారని వేణు కూడా గుండె పోటుతో మృతి చెందడం అత్యంత బాధాకరమని,గతంలో అందరి మన్ననలు పొందిన మంచి వ్యక్తి అని అలాంటి వ్యక్తిని కోల్పోవడం సీపీఐ పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని ఆయన మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి సీపీఐ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వెంకటరెడ్డి తెలిపారు.పరామర్శించిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, గూడెం లక్ష్మి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,మాజీ మండల కార్యదర్శి తెరాల సత్యనారాయణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి, ముద్రకోల రాజయ్య, కాంతల శ్రీనివాస్ రెడ్డి, ఎనగందుల రాజయ్య,బూడిద సదాశివ, బోనగిరి మహేందర్, నాయకులు తాల్లపెల్లి చంద్రయ్య, గందే కొమురయ్య తదితరులు ఉన్నారు.



## కరాటే చాంపియన్ షిప్ పోస్టర్ ఆవిష్కరించిన దుద్దిల్ల శ్రీను బాబు

మంథని, (జనంసాక్షి) : స్వర్గీయ మాజీ అసెంబ్లీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపతిరావు మెమోరియల్ కప్ 2025 నాల్గవ ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్ చీఫ్ టోర్నమెంట్ ను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో ఫిబ్రవరి 16వ తేదీ న నిర్వహిస్తున్నట్లు కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి బ్లాక్ బెల్ట్ 6 వ డ్యాన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ, కరాటే ఇన్స్ట్రక్టర్ ఎస్ రాజ్ కుమార్ తెలిపారు. ఈ టోర్నమెంట్ కు సంబంధించిన పోస్టర్ శనివారం మంథనిలో దుద్దిల్ల శ్రీను చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కరాటే టోర్నమెంట్ కు నాలుగు రాష్ట్రాల నుండి 2000 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొననున్నట్లు మాస్టర్ తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఊదరి శంకర్, ఓడ్నాల శ్రీనివాస్, మారుపాక నిహారిక, మంథని, కమాన్ పూర్ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, రెబల్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ కోసం స్థల పరిశీలన చేసిన కాంగ్రెస్ నాయకులు

**ఎల్లారెడ్డిపేట, జనవరి 18, (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని రైతు వేదిక సమీపంలో కూరగాయల మార్కెట్ యార్డ్ నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు శనివారం స్థల పరిశీలన చేశారు. గిద్ద చెరువు ప్రక్కన మార్కెట్ యార్డ్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ స్థల పరిశీలనలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, ఏఎంసి డైరెక్టర్ పొన్నాల తిరుపతిరెడ్డి, పందిర్ల లింగంగౌడ్, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, బండారి బాల్‌రెడ్డి, దండు శ్రీనివాస్, మూర్తి వెంకటేష్, నమిలికొండ సత్తయ్య, మైనార్టీ సెల్ గ్రామశాఖ అధ్యక్షులు నవాబ్, సోషల్ మీడియా ప్రతినిధి బిపేట రాజు కుమార్‌లు స్థల పరిశీలన చేశారు.





## ఎమ్మెల్సీగా గెలిపిస్తే విద్యాభివృద్ధికి కృషి చేస్తా

**ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి శేఖర్‌రావు**

ఎల్లారెడ్డిపేట, జనవరి 18, (జనంసాక్షి) : ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే వారి కోసం సంరక్షణ చట్టం తీసుకువస్తానని అదేవిధంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాయిశివ గార్డెన్‌లో శనివారం ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు నా బలం బలగం మీరే అని ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్ట భద్రులకు హెల్త్ కార్డులతో పాటు 10లక్షల ఆరోగ్య భీమా అందిస్తానని అన్నారు. నాన్‌టిచింగ్, డ్రైవర్స్, ఆయాలకు కూడా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. 1975 నుండి 2000 సంవత్సరం వరకు ప్రైవేట్ పాఠశాలల కారణంగా 78శాతం అక్షరాస్యత పెరిగిందన్నారు. ఈ సమావేశంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాక్షులు మహ్మద్ లతీఫ్, మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్, మాస్టర్ మైండ్ పాఠశాల ప్రిన్సిపాల్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతిచెందిన ఫీల్డ్ అసిస్టేంట్ కుటుంబాన్ని ఆదుకుంటాం

**కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి**

ఎల్లారెడ్డిపేట, జనవరి 18, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్‌నగర్ గ్రామానికి చెందిన ఎంపిటిసి సభ్యురాలు పులి లలిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని సిరిసిల్ల నియోజవకర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి శనివారం అన్నారు. మాజీ ఎంపిటిసి పులి లలిత భర్త రాజు వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందాడు. గత పది సంవత్సరాలుగా ఫీల్డ్ అసిస్టేంట్‌గా పని చేస్తూ గ్రామానికి ఎన్నో సేవలు అందించారన్నారు. లలిత పిల్లల విద్యకోసం తామే బాధ్యత తీసుకుంటామని దాంతోపాటు లలితకు ప్రభుత్వపరంగా ఒక ప్రైవేట్ ఉద్యోగం కూడా ఇవ్వడం జరుగుతుందని కేకే మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ పరామర్శలో మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి వంగ మల్లారెడ్డి, నాయకులు చెన్ని బాబు, గుండాడి రాంరెడ్డి, రాంచంద్రం, లక్ష్మణ్, వెంకటేష్, రవి, చక్రిధర్‌రెడ్డి, హరిదాస్‌నగర్ గ్రామశాఖ అధ్యక్షులు గురక పరశురాములు పాల్గొన్నారు.



## ఎరువులను అధిక ధరలకు విక్రయించరాదు

రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆధార్ కార్డులను తీసుకొని ఈపీఓఎస్ యంత్రాల ద్వారా విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర ప్రసాద్ ఆయా సొసైటీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌వి అసత్య ఆరోపణలు

మీకు వైట్ ఛాలెంజ్ సవాల్ విసిరారు దాన్ని ఎదుర్కోలేక తోకముడిచిన మీరు ఈరోజు సవాల్ విసరడం హాస్యాస్పదమన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కనిమేని చక్రధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి యాదగిరి గౌడ్, కొండం రాజిరెడ్డి, రామ్ రెడ్డి, దీటీ నర్సింహులు,శేఖర్, భాను, తోట ధర్మేందర్, కొండల్ రెడ్డీ ఎండి సాదుల్ పప్పు, కనిమేని శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక రాజు, మచ్చ కొండయ్య, నల్ల బిక్షపతి, అగుళ్ల రాజేశం జనగామ శ్రీనివాస్, మామిండ్ల ఆంజనేయులు, కొండయ్య, శ్రీనివాస్ గౌడ్, వివిధ ల్లో ఉన్న నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ అంటేనే పేద ప్రజల పార్టీ

**మార్కెట్ కమిటి చైర్పర్సన్ సాబేర బేగం**



ఎల్లారెడ్డిపేట(జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి చేసే పార్టీ అని, పేదల పక్షాన ఉంటూ ప్రజా అభివృద్ధికి పాటుపడుతుందని మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ షేక్ సాబేర బేగం అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామంలో శనివారం 20లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు ఏఎంసి చైర్మన్ సాబేర బేగం, పిసిసి కమిటి సభ్యులు సంగీతం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డిలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గరీబులను ఆదుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని గుర్తు చేశారు. సిరిసిల్ల శాసనసభ నియోజవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల అభివృద్ధి పనులకు నాలుగు కోట్ల 80లక్షలు మంజూరు చేశారని అన్నారు. మండలంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్, కేకే మహేందర్‌రెడ్డి సహకారంతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు సుద్దమల్ల దేవరాజు, ఎఏంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ ముక్క శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సాహేబ్, నాయకులు బండారి బాల్‌రెడ్డి, కటికే రవి, ఉడుగుల సురేందర్, మాజీ ఉపసర్పంచ్ కల్లూరి రమణరెడ్డి, కల్లూరి సురేందర్‌రెడ్డి, బాపురెడ్డి, నాంపెల్లి శ్రీనివాస్, నమిలికొండ భాస్కర్‌లు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నియమాలు పాటించండి

### జిల్లా రవాణాశాఖ అధికారి రంగారావు

**పెద్దపల్లి,జనవరి 18(జనంసాక్షి) :** జాతీయ రోడ్డుభద్రత మసోత్సవాల్లో భాగంగా శనివారం పెద్దపల్లి జిల్లా రవాణాశాఖ అధికారి రంగా రావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణపై వాహనదారులకు, రాత్రిపూట వాహనాలు డ్రైవింగ్ చేసేటప్పుడు రేడియం స్టిక్కర్లు వేసుకోవాలని, రోడ్డు నుండి వచ్చే వాహనాలకు రేడియం స్టిక్కర్లేని వాటికి స్టిక్కర్లు అంటించారు. రేడియం స్టిక్కర్ ద్వారా ప్రమాదాలు అరికట్ట వచ్చా అన్నారు. ప్రతి వాహనదారుడు వానానికి సంబంధించిన ధ్రువపత్రాలు ఉండాలని సూచించారు. ప్రతి టూవీలర్ వాహనదారులు హెల్మెట్ కంపల్సరీ ధరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెహికల్ ఇన్స్పెక్టర్ స్వప్న, ఏ ఎమ్ వి ఐ మధు, వంశీ, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి మహిపాల్ రెడ్డి వర్ధంతి



**కమ్మర్‌పల్లి, 18జనవరి(జనంసాక్షి) :** ఉమ్మడి రాష్ట్ర మాజీ అటవి శాఖ మంత్రి ఏలేటి మహిపాల్ రెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా ఆర్మూర్ లోని మామిడిపల్లి చౌరస్తా వద్ద మహిపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం స్వాగ్రామ ము చౌటుపల్లి లో మాజీ మంత్రి మహిపాల్ రెడ్డి ఘాటు వద్ద మాజీ ఎమ్మెల్యే ఎలేటి అన్నపూర్ణమ్మ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్ రెడ్డి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మల్కన్న గారి మోహన్,జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్,జీ వి నరసింహారెడ్డి,రేంజర్ల గంగాధర్,చింత ప్రవీణ్,ఏనుగు కిషన్,సంతోష్ నియోజకవర్గ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ట్రినిటీ కాలేజి - రాస్ప్ ఐటి కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (రాస్ప్ ఐటీ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ప్రతిపాదన గుర్తింపు



**పెద్దపల్లి,జనవరి 18(జనంసాక్షి) :** ట్రినిటీ కాలేజి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీమరియు రాస్ప్ ఐటి కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (రాప్ ఐటీ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్) మధ్య ప్రతిపాదిత గుర్తింపు (ఎం ఓ యు)లి సంతకాలు అయ్యాయి, ఈ సందర్భంగా గత వారం నిర్వహించిన ఇంటర్వ్యూలలో ముగ్గురు విద్యార్థులు ఉద్యోగానికి సెలెక్ట్ అవడం జరిగింది. వారికి శనివారం కళాశాల ఆవరణలో కంపెనీ హెచ్ఆర్ సందీప్ ఆఫర్ లెటర్స్ అందించడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్ మరియు ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభా అభివృద్ధి మరియు నూతన ఆవిష్కరణను ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది. ఈ భాగస్వామ్యంతో, రాస్ప్ ఐటి, ట్రినిటీ కాలేజి నుండి నైపుణ్యాలున్న విద్యార్థులను గుర్తించి, వారికి శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలను అందించనుంది. తిరిగి, కాల్జి వారపు శిక్షణా సెషన్ల కోసం కంపెనీకి మౌలిక సదుపాయాలను అందిస్తుంది, దీని ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవం మరియు పరిశ్రమ అవగాహన లభిస్తుంది. ఈ భాగస్వామ్యం, అకడమిక్ అధ్యయనం మరియు వాస్తవ ప్రపంచ పరిశ్రమ అవసరాల మధ్య గ్యాప్‌ను భర్తీ చేయడంలో సహాయపడుతుంది, తద్వారా ఉపాధి అవకాశాలను పెంచడమే కాకుండా, సాంకేతిక ఉత్కృష్టతను ప్రేరేపిస్తుంది అని అన్నారు ఈ సందర్భంగా ఉద్యోగ నియామక పత్రాలు పొందిన విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ ఏవో సురేష్ ట్రైనింగ్ ఎంప్లాయిస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఆరి ఫరాఫత్ ,ఎంబీఏ సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్, రమేష్ చొప్పరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన సదస్సు



**పెద్దపల్లి, జనవరి 18(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో రోడ్డు భద్రతా నియమ నిబంధనలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా ట్రాఫిక్ సిఐ అనిల్ విచ్చేసి వాహనాలు నడిపే విద్యార్థులు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, టూవీలర్ నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని వాహనాలు రిజిస్ట్రేషన్ పేపర్లు, ఇన్సూరెన్స్ పేపర్లు తప్పకుండా ఉండాలని ట్రిపుల్ రైడ్ చేయకూడదని రాంగ్ రూట్లో ప్రయాణం చేయకూడదని ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేసి ప్రయాణం చేయకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ అనుసరిస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రయాణం చేయాలని సూచించారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపరాదని అతివేగంగా వాహనాలు నడపకూడదని వాహనాలు ఓవర్టేక్ చేసేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని స్పీడ్ బ్రేకర్స్ జీబ్రా క్రాసింగ్ పాదాచారులను గమనిస్తూ అదే విధంగా జాగ్రత్తగా రోడ్డుపై వాహనాలు నడపాలని సూచించారు. 2024 సంవత్సరంలో అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల నాలుగు లక్షల మంది ప్రమాదానికి గురయ్యారని దాదాపు లక్ష 70 వేల మంది చనిపోయారని దీని వల్ల వారి కుటుంబం రోడ్డున పడ్డాయని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ తమ తోటి మిత్రులకు, బంధువులకు సమాజంలో ప్రతి ఒక్కరికి తమ వంతు బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ, కళాశాల కరెస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపల్ జే .రవీందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కమ్మర్పల్లి18జనవరి(జనంసాక్షి):** మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు శనివారం రోజున ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది. కమ్మర్పల్లి గ్రామానికి చెందిన చింత పద్మ 26వేలు,అదే రాజేష్ 20వేలు,సున్నపు గంగ 17వేలు,లాంఢ్రీరి వైష్ణవి 20వేలు,సోమ నాగేష్ 9వేలు, గంగమణి 20 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కష్టకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించే విషయంలో ప్రత్యేక చొరవ చూపిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నిమ్మ రాజేంద్రప్రసాద్,బుచ్చి మల్లయ్య,అజ్మీత్ పాషా,నాగరాజు,జగదీష్,కిషన్ గౌడ్, గంగారెడ్డి,గంగారం,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులకు డప్పులకు జరుగుతున్న పోరును విజయవంతం చేయాలి

### మంథని సామెల్ మాదిగ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 18 (జనం సాక్షి) :** డబ్బులకు డప్పులకు జరుగుతున్న పోరులో తాడోపేడో తేల్చుకునేందుకే ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని ఫిబ్రవరి 7న ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్తపై ఉందని జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి మంథని సామెల్ మాదిగ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహ సమావేశాలలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25న కామారెడ్డి జిల్లాకు మందకృష్ణ మాదిగ రానున్నారని దానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. ఒక వర్గం నుండి మరో వర్గానికి జరుగుతున్న పోరులో తమ సత్తాను చాటి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు గ్రామ గ్రామాలలో మాదిగలను చైతన్యవంతం చేయాలని సూచించారు. లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి ప్రతి ఒక భుజానికి ఒక డప్పు సంకన వేసుకొని సమావేశానికి హాజరైవిజయవంతం చేయాలన్నారు. ఈపాటికి మండలాలలో నియోజకవర్గాలలో సన్నాహ కార్యక్రమాలు నిర్వహించామని ఇంకా పూర్తి కమిటీలను ఏర్పాటు చేసి ఫిబ్రవరి 7న పూర్తిగా కమిటీలు ఏర్పాటుచేసి హైదరాబాద్ తరలించే విధంగా చూడాలని అన్నారు. ఇంటికొక్క డప్పు తీసుకొని యువకులను కదిలించే బాధ్యతలో సైతం నాయకులు చొరువ తీసుకోవాలని సూచించారు. మాదిగ మాదిగ ఉపకాలాలను సైతం కదిలించే విధంగా ముఖ్య నాయకులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని బాధ్యతలు తీసుకొని ఉప కులాలను సైతం బలోపేతం చేసే విధంగా కృషి చేయాలన్నారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు కష్టపడ్డారని, మనమందరం 30 రోజుల కష్టపడి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బట్టు వెంకట్ రాములు, మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, సీనియర్ నాయకులు కుంటోళ్ల యాదయ్య, గోరుగల్లు బాలరాజు, కొత్తల్ల యాదగిరి, బీఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షులు బాలరాజు, లక్ష్మణ్, గడ్డం సంపత్, తెడ్డు సాయిలు, రమేష్, పురుషోత్తం, రాజనర్సయ్య, బట్టు నరేష్, దాకయ్య, గణేష్, భూపతి, ఆయా మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఈమినైజేషన్ కార్యక్రమం పరిశీలన



**నాగిరెడ్డిపేట (జనంసాక్షి) :** మండలంలోని తాండూర్ కిచ్చన్నపేట గ్రామంలో శనివారం వైద్య సిబ్బంది పిల్లలకు అందిస్తున్న ఇమినైజేషన్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా పిహెచ్సి సూపర్వైజర్ సునంద మాట్లాడుతూ చిన్నపిల్లలకు వచ్చే వ్యాధి నిరోధక టీకాలను తీసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.చిన్నారుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి పౌష్టికహారని అందించాలని చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 18 (జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలానికి చెందిన ఓంకార్ అనే బాలుడు తల సేమియాలతో బాధపడుతూ వారికి కావలసిన ఓ పాజిటివ్ రక్తాన్ని ఐవిఎఫ్ యువజన విభాగం జగద్గిరిగుట్ట అధ్యక్షులు కాపర్తి నాగరాజు సాహకారంతో తలసేమియా సికిల్ సెల్ సొసైటీలో పటోళ్ల రాజేందర్ రెడ్డి ఓ పాజిటివ్ రక్తాన్ని శనివారం అందజేశారని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు 20 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని, అలాంటి చిన్నారులకు కావలసిన రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని, అన్నారు.రక్తదానానికి ముందుకు వచ్చిన పటోళ్ల రాజేందర్ రెడ్డికి ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కు తెలియజేయలని అన్నారు.

## జప్తి జాన్కంపల్లికి అంగన్వాడి బిల్డింగ్ మంజూరు చేయండి



**నాగిరెడ్డిపేట,జనవరి 18 (జనంసాక్షి) :** మండలంలోని జప్తి జానకంపల్లి అంగన్వాడి పాఠశాల బిల్డింగ్ పై కప్పు ప్రమాదవశాత్తు పెచ్చులూడి క్రింద పడింది.ఆసమయంలో పిల్లలు లేనందున ప్రమాదం తప్పిందని అంగన్వాడి కార్యకర్త సబితా తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న గ్రామ కార్యదర్శి శంకర్ నాయక్, గ్రామ మాజీ సర్పంచ్ దేశబోయిన సాయిలు పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ దేశబోయిన సాయిలు మాట్లాడుతూ పై అధికారులు స్పందించి నూతన భవనం మంజూరు చేయాలని కోరారు.గత ఎన్నో రోజులుగా అంగన్వాడీ బిల్డింగ్ భవనం గురించి తెలియజేసినప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దేశబోయిన సాయిలు,గ్రామ కార్యదర్శి శంకర్ నాయక్,అంగన్వాడి కార్యకర్త సబిత ఉన్నారు.

## జనంసాక్షి క్యాలెండర్ 2025ను ఆవిష్కరించిన వినయ్ రెడ్డి



**ఆర్మూర్, జనవరి 18 ( జనం సాక్షి):** జనం సాక్షి దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. పివిఆర్ కార్యాలయంలో శనివారం ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ వన్నెల దేవి లావణ్య శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్ సమక్షంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దమ్మున్న వార్తలతో,నిజాలను నీకు తెలుస్తూ,సత్యశోధన చేస్తూ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న పత్రిక జనం సాక్షి అని కొనియాడారు.ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,ఆర్మూర్ జర్నలిస్టుల బృందం పాల్గొన్నారు.



## రైతు భరోసా సర్వే తనిఖీలు

**గాంధారి (జనంసాక్షి) :** గాంధారి మండల కేంద్రంలో రైతు భరోసా సర్వే చేపట్టాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ప్రసన్నలక్ష్మి , ప్రజలకు కొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వేను కొనసాగించాలని అన్నారు. గాంధారి ఈ అసేస్మెంట్ క్యాంపును మండలంలోని ప్రతి ఒక్క దివ్యాంగులు వినియోగించుకునే విధంగా మన మందరము వారికి తెలపాలని ఈ అసెస్మెంట్ క్యాంపు ద్వారా దివ్యాంగులు విలువైన పరికరాలను ఫ్రీగా పొందే అవకాశం ఉంటుందని ఎంపీడీవో రాజేశ్వర్, తెలిపారు. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎంపిడిఓ రాజేశ్వర్, డిప్యూటీ ఎమ్మార్వో రవి, ఎంఏవో రాజాలింగం, సర్వేయర్, ఏఈఓ పాల్గొన్నారు.

## నేటి తరం రాజకీయ నాయకులకు మహిపాల్ రెడ్డి స్ఫూర్తి ప్రదాత

### మాజీ ఎమ్మెల్యే ఏలేటి అన్నపూర్ణమ్మ



**ఆర్మూర్, జనవరి 18 (జనంసాక్షి):** ప్రజల అభిమానాన్ని చురగోన్న వ్యక్తి, నేటితరం రాజకీయ నాయకులకు సైతం మాజీ మంత్రి ఏలేటి మహిపాల్ రెడ్డి స్ఫూర్తి ప్రధాత అని మాజీ ఎమ్మెల్యే ఏలేటి అన్నపూర్ణమ్మ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి చౌరస్తా వద్ద మాజీ మంత్రి ఏలేటి మహిపాల్ రెడ్డి విగ్రహానికి 34వ వర్ధంతిని స్మరిస్తూ బిజెపి బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జీ ఏలేటి మల్లికార్జున్ రెడ్డితో కలిసి పూలమాలలతో నివాళులర్పించారు. ప్రస్తుత రాజకీయలకు అనుగుణంగా నాయకులు మారాలంటున్న మహిపాల్ రెడ్డి నమ్మిన సిద్ధాంతాలను వదలబోమన్నారు. రాజకీయాల్లో ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా వారి ఆశయాల కనుగుణంగా పనిచేస్తామన్నారు. రాజకీయాలలో రానున్న రోజుల్లో చురుకైన పాత్ర వహిస్తామన్నారు. మహిపాల్ రెడ్డి పేరును, ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయిలోకి తేవడమే కుటుంబ బాధ్యత అని గుర్తు చేశారు.అన్ని వేళలా అండగా ఉంటున్న నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ జీవి నర్సింహారెడ్డి, బిజెపి బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్, అంకాపూర్ మాజీ సర్పంచ్ కిషోర్ రెడ్డి, కౌన్సిలర్ ఆకుల శ్రీనివాస్, నాయకులు ఆకుల రాజు, ఆర్మూర్ బాల్కొండ నియోజకవర్గం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో కేలో భారత్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 18 (జనం సాక్షి) :** ఏబీవీపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు క్రీడోత్సవాలు శనివారం సరస్వతి శిశు మందిర్ లో ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం హాజరై ఏబీవీపీ సమాజంలో ఉన్నతమైన కార్యక్రమాలు చేస్తుందని విద్యార్థులకు సమాజం పట్ల బాధ్యత దేశం పట్ల భక్తి ఏర్పడే విధంగా పనిచేస్తుందని అన్నారు. విద్యార్థి పరిషత్ దేశంలోనే పేరు ఉన్న విద్యార్థి సంఘంగా వెలుగొందితుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముఖ బి ఎన్ గిరి, విభాగ్ వ్యవస్థ ప్రముఖ గంగసాని స్వామి, వర్కింగ్ కమిటీ మెంబర్ ప్రత్యూష, జిల్లా కన్వీనర్ రోహిత్, నగర అధ్యక్షులు అనిల్ రెడ్డి, మరియు కార్యకర్తలు మానస, శివ గౌడ్, నవీన్, వెంకటేష్, వరుణ్, పవన్, శశి, పాల్గొన్నారు.

## ఏడాదిలో రూ. 2 కోట్ల వ్యాపారం

### తెలుగు రాష్ట్రాల్లో ప్రథమ స్థానం నాదే

### ఇన్సూరెన్స్ ఏజెంట్ యం.నిఖిల్ (బోదేపల్లి)

**ఆర్మూర్, జనవరి 18(జనంసాక్షి) :** అనేక కష్టనష్టాలను చూసిన తాను కసితో గ్రామ గ్రామానికి తిరిగి బజాజ్ అలియాంజ్ లో2024(టి ఓ టి )ఏడాదిలో రూ. 2 కోట్ల ఇన్సూరెన్స్ బిజినెస్ చేశానని బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏజెంట్ ఎం నిఖిల్ అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని సప్తగిరి ఫంక్షన్ హాల్ లో శనివారం టిఓటి 2 కోట్ల ఇన్సూరెన్స్ బిజినెస్ చేసినందుకు ఘనంగా సన్మానం చేశారు.ఈ సభలో ఆయన మాట్లాడుతూ తనకు తెలిసిన వారితో పాటు అనేకమందిని కలిసి ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందన్నారు. ఏడాదిలో కారులో లక్ష 20 వేల కిలోమీటర్లు తిరిగి రెండు కోట్ల వ్యాపారం చేశానన్నారు. వచ్చే మూడు సంవత్సరాలలో 6 కోట్ల ఇన్సూరెన్స్ బిజినెస్ చేస్తానని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక కంపెనీలో ఇన్సూరెన్స్ చేయించాలని చెప్పారు. దీనివలన కుటుంబానికి భరోసా ఉంటుందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల పరిధిలోని బజాజ్ అలియాంజ్ ఇన్సూరెన్స్ కంపెనీ పరిధిలో ఏడాదిలో రూ. 2 కోట్ల వ్యాపారం చేసి నిఖిల్ ప్రథమ స్థానంలో నిలిచాడని సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధీరజ్ దండ్లని చెప్పారు. కష్టపడి పనిచేసి రెండు రాష్ట్రాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన నిఖిల్ ను ఆయన అభినందించారు.




అంతకుముందు పెర్కిట్ నుంచి మాడిపల్లి చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా సప్తగిరి ఫంక్షన్ హాల్ వరకు కార్లతో వచ్చారు. అనేకమంది నిఖిల్ ను పూలమాలలు, శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ రీజినల్ హెడ్ అంజన్న, బ్రాంచ్ మేనేజర్ సాయేందర్,సీనియర్ సేల్స్ మేనేజర్ సృజన్ కుమార్,సెల్స్ మేనేజర్ లు కొట్టాల నారాయణరెడ్డి,గుజరాతి మోహన్, విజిగిరి నరేష్,వి. శ్రీనివాస్,విజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.



## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ, మాజీ సర్పంచ్

**గాంధారి(జనంసాక్షి) :** క్యాలెండర్‌ను శనివారం రోజున ఎస్సై ఆంజనేయులు, మాజీ సర్పంచ్ సంజువ్ యాదవ్, క్రికెట్ గ్రౌండ్ లో జనం సాక్షి కాలమానం ఆవిష్కరించారు. ఎస్సై మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా ఉంటూ, ముఖ్యమైన పాత్రను పోషించే ఆయుధం పత్రిక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై అరుణ్ కుమార్, మాజీ మండల్ కోఆప్షన్ ముస్తఫా, నరేష్ గౌడ్, నితిన్ పాటిల్, వడ్ల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## బంజారా తండాలో పల్లె నిద్రచేసిన కాంగ్రెస్ నాయకులు



**నాగిరెడ్డిపేట,జనవరి 18 (జనంసాక్షి) :** బంజర తండా గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు పల్లెనిద్ర కార్యక్రమం శుక్రవారం రాత్రి చేపట్టారు. పల్లెనిద్ర కార్యక్రమంలో గ్రామస్తులతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.రాబోయే కాలంలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఖచ్చితంగా వారికి ఇందిరమ్మ ఇల్లు కేటా ఇస్తామని పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కోఆర్డినేటర్ సభ్యులు నరసింహారెడ్డి ఫారుక్ యాదగిరి ఏఎంసీ డైరెక్టర్ నాగేశ్వర్ మండల మైనార్టీ అధ్యక్షులు ఇమామ్ మరియు బంజర తండ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు నరేష్ సర్దార్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల సమస్యల పట్ల ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా : శీలం స్వామి

**ముస్తాబాద్, జనవరి 18 (జనంసాక్షి) :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన శీలం స్వామి ని .ముస్తాబాద్ లో సన్మానించిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ , మైనారిటీ నాయకులు ఎండి.జహంగీర్, ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన మండల అధ్యక్షులు వంగూరి దిలీప్ , ఎరుపుల సాయితేజ , నాయకులు పల్లె సత్యం గౌడ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెంగని మనోహర్ మాట్లాడుతూ 14 ఏళ్లుగా ఉద్యమంలో పాల్గొంటూ బీసీ సమస్యల కొరకు పనిచేస్తున్న ఉద్యమ నాయకుడు, విద్యావంతుడు శీలం స్వామికి జాతీయ బీసీ సంఘంలో రాష్ట్ర స్థాయిలో ప్రాధాన్యత కలిగిన పోస్టు లభించినందుకు హర్షం వ్యక్తం చేశారు. బీసీల సమస్యలు పట్ల పనిచేస్తూ. బడుగు బలహీన వర్గాల పక్షాన నిరంతరం పోరాడుతూ బీసీలకు అన్నిరంగాలలో న్యాయం జరిగేలా ప్రభుత్వంతో పోరాడాలని, అలాగే బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ ముందుకెళ్లాలని కోరారు.

## కొండెక్కుతున్న ఉల్లిగడ్డ



**ముస్తాబాద్ (జనంసాక్షి) :** ముస్తాబాద్ మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో అంగడి కొనసాగుతుంది. చుట్టుపక్కల గ్రామాల్లో ఉల్లిగడ్డ కొనలేకపోతున్నారు. ఈ మధ్యకాలంలో ఉల్లి రేటు విపరీతంగా పెరిగిపోయాయి. మూడు నెలల ముందు 20 రూపాయలు ఉన్న ధర ఇప్పుడు పలుచోట్ల 50 నుండి 60 రూపాయలకు అమ్ముతున్నారు. ముందుముందు ఈ రేట్లు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు. ఏపీ తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన కర్ణాటకలో ఇప్పటికే కిలో 100 రూపాయలకు అమ్ముతున్నారు. తల్లిలాంటి ఉల్లిగడ్డ ధరలపై ప్రభుత్వాలు ముందుగానే దృష్టిపెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ధర్నా






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 18 (జనం సాక్షి) :** ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం కామారెడ్డి జిల్లా పరిపాలన అధికారి. సహిద్ అహ్మద్ మసూర్‌కు అందజేసిన అవినీతిపత్రంలో జిల్లాలో ఉన్నటువంటి మండల ఆస్పత్రులలో రెండు నెలలు వేతనాలు, ఎల్లారెడ్డి, బాన్సువాడ లో నాలుగు నెలలు వేతనాలు, ఇవ్వాలని తెలిపారు. జరిగింది ప్రధానంగా బాన్స్వాడ ఎల్లారెడ్డి డివిజన్ నిరుపేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అనేక రకాలకు సంబంధించిన పనులు నిర్వహిస్తున్న కార్మికులకు పనిభారంతో పాటు అనేక సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుంది, అదేవిధంగా కార్మికులకు నాలుగు నెలల వేతనం లేక ఇల్లు కిరాయి నిత్యావసర సరుకులు స్కూల్ ఫీజులు ఆరోగ్య పరిస్థితి అనేక రకాలైనటువంటి పొదుపు సంఘాలు గ్రూపులు లాంటివి డబ్బులు తీసుకుని కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాంట్రాక్టర్లు మాకు ఆరు నెలలుగా బిల్స్ ప్రభుత్వం ఇవ్వలేదని కార్మికులకు మేము వేతనాలు ఇవ్వలేమని చేతులెత్తేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ల పైన సబ్ కాంట్రాక్టర్ల పైన ప్రభుత్వం చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ డిమాండ్ చేశారు. 60 జీఓ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్న 15, 600 కార్మికులకు 11000 పి ఎఫ్ ఈ ఎస్ ఐ 3600 అదనంగా జిల్లాలు కాంట్రాక్టర్లకు ఒక కార్మికుని 1000 రూపాయలు దోపిడికి గురవుతున్నా మని, హాజరుకాని సమయానికి రాని పైసలు కూడా కట్ చేయడం జరుగుతుందని ఆరోపించారు. పెరిగిన ధరలు కనుగుణంగా సుప్రీంకోర్టు జీఓ ప్రకారం కనీస వేతనం, మనిషి బతకడానికి 21వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఈనెల 27, 28 నుండి ఆసుపత్రుల ముందు నిరవధిక సమ్మె నిర్వహిస్తామని జిల్లా అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రతి కార్మికునికి కార్మికురాలుకు ఈఎస్ఐ, పీఎఫ్, సౌకర్యం కాంట్రాక్టర్ చెల్లించాలని, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్ దశరథ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజు, కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా అధ్యక్షురాలు కే రేణుక, కార్మికులు గంగారాం, కాశి రావు, సురేఖ, సాయి బాబా, కళ్యాణి, సంగీత, శారద, పోషవ్వ, మహేందర్, సాయిలు, సాయిబాబా, గంగారాం,కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంక్రాంతి క్రికెట్ టోర్నీ విజేతగా సంతు టీం



**గాంధారి జనవరి (జనం సాక్షి) :** యువత అంతా ఒకే మాటపై ఉండి కలిసి కట్టుగా విజయవంతంగా సంక్రాంతి క్రికెట్ టోర్నీ, కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో ఈ టోర్నీ లో అందరూ మన వాళ్ళే గెలిచిన మనవాళ్ళే ఓడిన మనవాళ్ళే... అనే ఒక మంచి ఉద్దేశ్యంతో అందరు పాల్గొన్నారు... ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ.. నిజంగా ఇది అభినందనీయం.. అలాగే ఇక్కడ ఇంకో విషయాన్ని ప్రస్తావించాలి.. అది ఏంటంటే ఎప్పుడో ఒక సారి మ్యాచ్ లకు వచ్చే మా లాంటి వారికి కూడా జట్టులో చోటు ఇచ్చి మాకు ఆడే అవకాశం ఇచ్చిన తమ్ముళ్ళకి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.. మాజీ సర్పంచ్ సంజువ్ యాదవ్, మాట్లాడుతూ.. ఇంత పెద్ద టోర్నమెంట్ లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎలాంటి ఘటనలు జరగకుండా నిర్వహించిన నిర్వాహకుల కు నా యొక్క ప్రత్యేక అభినందనలు..ఇకముందు కూడా ఇలాగే ఐక్యమత్యంతో అందరూ కలిసి ఉండి రాబోయే రోజులలో ఇంకా బ్రహ్మాండంగా టోర్నమెంట్లు నిర్వహించుకోవాలని కోరుకుంటున్నాను. అలాగే ఈ టోర్నమెంట్ సజావుగా సాగేలా అందరిని సమన్వయ పరుస్తూ మ్యాచ్లను నిర్వహించినటువంటి నిర్వాహకులు ఎంపర్ల యువకులు అందరూ అభినందనీయులు. అలాగే క్రీడలు అనగానే ముందు వరుసలో ఉండే మన స్థానిక ఎస్సై ఆంజనేయులు, ప్రత్యేక ధన్యవాదాలు ఇకముందు కూడా మీ సహకారం మా గ్రామ యువకులకు ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను..చివరగా మనం ఇంత పెద్ద టౌర్నమెంట్ విజయవంతంగా నిర్వహించడానికి తమ పాఠశాల గ్రౌండ్ ని ఇచ్చినటువంటి ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై అరుణ్ కుమార్, మాజీ కో ఆప్షన్ ముస్తఫా, నితిన్ పాటిల్, నరేష్ గౌడ్, నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విన్నర్ ఆకాష్ టీం

**మల్లాపూర్, జనవరి18 (జనంసాక్షి) :** మొగిలిపేట్ విలేజ్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ సల్మాన్ ఖాన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గత వారం రోజుల క్రితం ప్రారంభించగా ఇందులో మొత్తం 6 టీంలు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ కి చేరుకున్న ఆకాష్ టీం మరియు పటేల్ టీం శనివారం రోజున పోటీ పడగా ఉత్కంఠ పోరులో ఆకాష్ టీం మొదటి బహుమతిని సాధించగా రన్నర్ గా పటేల్ యూత్ వారు నిలిచారు. మ్యాన్ ఆఫ్ ది సిరీష్ మరియు టోర్నమెంట్ మోస్ట్ సిక్సెస్ దండవేణి రోహిత్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఎలాల అరుణ్ లు గెలుచుకున్నారు. కాగా విజేతలకు విడిసి చైర్మన్ మహబూబ్ ఖాన్ తన స్వంత నిధులతో బహుమతులను అందజేశారు.

## శివరాత్రికి 41 రోజుల ముందుగా శివదీక్షలు

**నేటి నుండి శివనామ సంకీర్తనతో మారు మ్రోగనున్న... హర హర ఆలయాలు**

**శ్రీ భోగేశ్వర ఆలయం నందు శివ భక్తులకు నిత్య సౌకర్యాలు**

**గాంధారి జనవరి (జనంసాక్షి ):** కామారెడ్డి జిల్లా గాంధారి మండల చుట్టూ ఉన్నటువంటి సుమారు 46 గ్రామములో శివ భక్తులందరికీ ఓం నమశ్శివాయ, శ్రీ భోగేశ్వర దేవాలయంలో (శివాలయం)లో ప్రతి సంవత్సరం ... మహా శివరాత్రి సందర్భముగా 41 రోజుల ముందు నుండి శివ దీక్షలు తీసుకోవడం ఆనవాయితీగా వస్తుంది.... గ్రామములో గల శ్రీ భోగేశ్వర దేవాలయం.. ప్రతి సంవత్సరం నుండి శివ భక్తులు అందరు శివ దీక్షను స్వీకరించి... 41 రోజులు మండల కాలం ఎంతో భక్తి శ్రద్ధలతో శివ దీక్ష స్వాములు శివారాధనలో నిమగ్నమై సకల చర చర జీవారసులకు సృష్టి కర్త అయిన హర హర మహాదేవుని స్మరిస్తూ... 41 రోజులు ఓం... నమః శివాయ అనే పంచాక్షరీ మంత్రాన్ని పఠిస్తూ... నిత్యా భజన కార్యక్రమంలో భగవాన్ నామ స్మరణ శివనామ స్మరణాన్ని జపిస్తూ...ముక్కంటి ఈశుని కరుణ కటాక్షం పొందుటకై... శివ నామ స్మరణ నే ఏకైక మార్గం అని.. భక్తుల ప్రగాఢా సంకల్పం... దాదాపు గా గత 22 సంవత్సరం ల నుండి భక్తులు శివ దీక్ష ను స్వీకరిస్తున్నారని శివదీక్ష ప్రారంభ గురు స్వామి వైదిక పురోహితులు గుడిమెట్ దేవాలయ మహాదేవ్ స్వామి, ఆలయ అర్చకులు జంగం సంతోష్, నాగభూషణం, స్వాములు మాట్లాడుతూ... దీక్షలు అన్నింటిలో ప్రాచీనమైన దీక్ష శివ దీక్ష అని... ఆనాడు శ్రీరాముడు సైతము శివ దీక్ష స్వీకరించినట్లు ఆధారములు కలవు అని ... తెలుపుచు... ఇట్టి శివదీక్ష తీసుకొన్న స్వాములు అందరికి... ప్రతి సంవత్సరం 41 రోజులు గాను స్వాములు అందరికి, భిక్ష అల్పాభిక్ష ను శివదీక్ష అన్న దాన ప్రతి నిత్యం స్వాములు అందరికి భిక్ష, ఆల్పాభిక్ష ను ఏర్పాటు చేయడం జరిగినది. అని గత 15 సం..ల నుండి ఇట్టి కార్యక్రమము కొనసాగుతోంది. అని శివదీక్ష అన్నదాన కార్యక్రమాలు నిర్వహించే సౌకర్యం కలదు. శివ భక్తులు, శివ మాల ధారణ కావలసిన భక్తులు మాకు సంప్రదించగలరు. వెంకటేశం శివ, కృష్ణగౌడ్ శివ, రవి శివ,జాని శివ లు భక్తులు పాల్గొన్నారు.





## పల్లెపల్లెకు కాంగ్రెస్

**గాంధారి (జనం సాక్షి) :** ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి పల్లెకు ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి ప్రతి గడపకు కోఆర్డినేషన్ కమిటీ సభ్యులను పంపివారి కష్టసుఖాలను తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా శనివారం గాంధారి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో కలిసి వారి బాగోగులు తెలుసుకొని వారితో భోజనం చేసి రాత్రి అక్కడే బస చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు తూర్పు రాజులు, కమిటీ కార్యదర్శి లైన్ రమేష్, మండల కోఆర్డినేటర్ నీల రవి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బిసా గణేష్, దేమి శ్యామ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిలు, నరసయ్య డైరెక్టర్ పోచయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన కుటుంబాన్ని పరామర్శ



**గంభీరావుపేట జనవరి 18 (జనం సాక్షి):** శనివారం రోజు ఇటీవలే అనారోగ్యం తొ చనిపోయిన గ్యార పద్మ వారి కుటుంబాని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ రాష్ట కార్యదర్శి అవునూరి ప్రభాకర్, భర్త నరేశ్ ఇద్దరు కొడుకులు పెద్ద కొడుకు ఏడు సంవత్సరాలు, మూగ చెవిటి, చిన్న కొడుకు 5నెలలు గుండె సమస్య ఉంది కావున వారికి కుటుంబనికి అన్నివిధల, ఆదుకుంటామని , అని బారొస కల్పించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కన్వీనర్ బిక్షపతి, ఎం పి ఎస్, జిల్లా అధ్యక్షుడు కమపూర్ అక్ష్మణ్, ఎమ్మార్పీఎస్, కొ- కన్వీనర్ సావనపల్లి రాకేష్ ,జిల్లా నాయకుడు ఇరిగి భాను, మండల కన్వీనర్ బరుకుటం తిరుపతి, కొ-కన్వీనర్ ఇరిగి సందీప్ ,నాయకులు తిరుపతి, నర్సయ్య మహేంద్రర్ పరామర్శించారు.

## జర్నలిస్టు శ్రీనివాస్‌ను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే చందర్



**గోదావరిఖని, జనం సాక్షి:** గోదావరిఖని ప్రాంతానికి చెందిన ప్రజాలక్ష్యం తెలుగు దినపత్రిక రిపోర్టర్ నముండ్ల శ్రీనివాస్ ను మాజీ రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బి ఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ శనివారం పరామర్శించారు. శ్రీనివాస్ తల్లి నముండ్ల రాజమ్మ అనారోగ్యంతో జనవరి 11న పరమపదించినారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చందర్ శ్రీనివాస్ స్వగ్రామం సుల్తానాబాద్ మండలంలోని అల్లిపూర్ (రేగడి మద్దికుంట) గ్రామంలోని అతని నివాసం లో కలిసి ఓదార్చారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ శ్రీనివాస్ తల్లి రాజమ్మ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నానని అన్నారు. శ్రీనివాస్ తల్లి రాజమ్మ మరణించడం తీరని లోటు అని ఆయన అన్నారు. కాగా శ్రీనివాస్ తో పాటు అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని చందర్ వ్యక్తపరిచారు.

## మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్‌కు సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు



**కరీంనగర్ బ్యూరో, జనవరి 18 (జనంసాక్షి) :** ఇటీవల చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఇంటి పై కాంగ్రెస్ నాయకులు దాడి చేసిన నేపథ్యంలో శనివారం రోజు వారి స్వగృహం బూరుగుపల్లి కి వెళ్లి సంఘీభావం తెలిపిన కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సుడా ఛైర్మన్ జీవి రామకృష్ణ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీఆరెస్ ఎమ్మెల్యేల , కార్యకర్తల ఇండ్ల మీద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాడిచేయడం పిరికి పందాల (హేయమైన) చర్య అన్నారు. ఇలాంటిది మరొక సారి జరిగితే మేమందరం వారికి గట్టి గుణపాఠం చెప్తమన్నారు. ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, మాజీ జడ్పీటీసీ తాళ్లపేల్లి శేఖర్ గౌడ్, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్, బొంకురి మోహన్, నారదాసు వసంతరావు, చుక్క శ్రీను, పిట్టల శ్రీను, వోద్నల రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కరెంటు అంతరాయం

**కథలాపూర్ (జనంసాక్షి) :** దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా, ట్రాన్స్కో వారు పెంబట్ల - కోనాపూర్ 220/132కెవి సబ్‌స్టేషన్ లో చేపడుతున్న లైన్-ఇన్, లైన్-ఔట్ టవర్ల నిర్మాణ పనుల ముగింపులో బాగంగా మెట్ పల్లి డివిజన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మెట్ పల్లి డీఈ గంగారాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా 132/33కెవి సబ్ స్టేషన్ గోదూరు, కోరుట్ల, కథలాపూర్ పరిధిలో ఉన్న ఏడు గ్రామీణ మండలాల్లో ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సింగిల్ ఫేజ్ సరఫరా మాత్రమే కొనసాగించ బడును. రెండు మున్సిపాలిటీ లలో యధావిధంగా త్రీ ఫేజ్ విద్యుత్ ఉంటుందని తెలిపారు రైతులు వరినాట్ల కొరకు శనివారం రాత్రి త్రీ ఫేజ్ పూర్తి స్థాయిలోఅందుబాటులో ఉంచుతున్నామని నీరు పొలాల్లో సమృద్ధిగా ఉంచుకోవాల్సిందిగా ముందస్తు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్



**రాయికల్, జనవరి 18 (జనంసాక్షి) :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగు జాతి ఉన్నంతవరకు తరతరాలుగా గుర్తిండిపోయే మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని జగిత్యాల నియోజకవర్గం హడ్ హాక్ కమిటీ సభ్యులు సోమనారాయణ రెడ్డి అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల తెలుగుదేశం పార్టీ జెండా వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "బ్రతకడానికి రాజకీయాల్లోకి రావద్దు- బ్రతుకులను మార్చడానికి రాజకీయాల్లోకి రండి"ఎందుకంటే రాజకీయం ఉద్యోగం కాదు ఒక సామాజిక బాధ్యత అని నినదించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. మరణం లేని మహానేత యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది అని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన మహానేత, తాలూకా వ్యవస్థను రద్దుచేసి మాండలిక వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రజల వద్దకు పరిపాలన తీసుకువచ్చి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు అందించిన గొప్ప రాజకీయవాది ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మోర గణేష్, నామని లక్ష్మీ నర్సయ్య, ఎండి సాహెబ్ హుస్సేన్, కల్లెడ రాజరెడ్డి, నాయిని రాజేందర్ గౌడ్, వడ్లకొండ నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నందమూరికి నివాళులర్పించిన కరటూరి

**ఎడపల్లి, జనవరి 18 (జనంసాక్షి) :** స్వర్గీయ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో నిర్వహించిన వేడుకలలో నందమూరి తారక రామారావు విగ్రహానికి జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరటూరి సత్యనారాయణ చౌదరి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు భారతరత్న అందించాలని డిమాండ్ చేశారు. పటేల్ వ్యవస్థను రూపుమాపడంతో పాటు ఆడపడుచులకు సైతం ఆస్తి హక్కు కల్పించిన మాజీ ముఖ్యమంత్రి రాష్ట్రంతో పాటు దేశ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయంగా గుర్తుండి పోతాయని కరటూరి సత్యనారాయణ చౌదరి స్పష్టం చేశారు.

## కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభను విజయవంతం చేయండి



**బోధన్, జనవరి 18 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద సీ పీ ఐ (ఎం -ఎల్ ) మాస్ లైన్ (ప్రజా పంథా ) బోధన్ కమిటీ ఆధ్వర్యంలో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ, జనవరి 21, 2024 నాటికి మార్క్సిస్టు మహోపాధ్యాయులలో ఒకరైన కామ్రేడ్ లెనిన్ అమరుడై వంద సంవత్సరాలు నిండి నందున ఈ సందర్భంగా సంవత్సర కాలం పాటు 2024 జనవరి 21 నుండి 2025 జనవరి 21 వరకు సీ పీ ఐ (ఎం -ఎల్ ) మాస్ లైన్ (ప్రజాపంథా ) నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయన కృషిని తెలియజేయాలని, రచనలను అధ్యయనం చేయాలని సభలు, సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చిందని ఆ సభలలో కామ్రేడ్ లెనిన్ రాసిన రచనలలో కొన్నింటిని ఎంచుకొని పార్టీ నాయకుల చేత ఇతర మార్క్సిస్టు మేధావుల చేత ప్రసంగాలు చేయించాలని నిర్ణయించిందని అందులో భాగంగా చివరగా 2025 జనవరి 21 లెనిన్ వర్ధంతి రోజున హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఒక రోజంతా లెనిన్ రచనల మీద ప్రసంగాలు చేయించాలని నిర్ణయించడం జరిగిందని కావున ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయాలని బి. మల్లేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ కార్యదర్శి పడాల శంకర్, జి సీతారాం, బి. సాయిలు, శంకర్, బి. నాగభూషణం, కే.భూమయ్య, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్స



**కరీంనగర్ ప్రతినిధి, జనవరి 18 (జనంసాక్షి) :** ఆర్థికంగా లేని నిరుపేదలకు లయన్స్ ఇంటర్నేషనల్ ఆసరాగా నిలుస్తుంది. లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 లయన్ చింతల కిషన్ పటేల్, జోన్ చైర్ పర్సన్ లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు చేయూత అందిస్తున్నారు. శనివారం కరీంనగర్ పట్టణం సాయి నగర్ కు చెందిన ముస్త్యాల చంద్రమౌళికి కంటి శస్త్ర చికిత్స చేశారు. రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, ట్రస్ట్ మెంబర్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సహకారంతో ఇప్పటి వరకు 147 ఉచిత కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కాంరెడ్డి నరసింహారెడ్డి , ఆస్పత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై కార్మికులకు అవగాహన



**గోదావరిఖని, జనం సాక్షి :** రోడ్డు భద్రతా మాసోత్సవాల భాగంగా ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం స్థానిక వన్ ఇంక్లైన్ బొగ్గు గని దగ్గర సుమారు 200 మంది కార్మికులకు రోడ్డు భద్రత గురించి సూచనలు తెలియజేసినారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనం నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కార్మికులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తున్నందుకే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కక్ష సాధింపు



**ఎమ్మెల్యే కౌశిర్రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం**

**హుజూరాబాద్, జనవరి 18 (జనంసాక్షి) :** ప్రజల పక్షాన పోరాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే ఎమ్మెల్యే కౌశిర్రెడ్డిపై అక్రమ కేసులు బనాయిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని ఖండిస్తూ శనివారం అంబేద్కర్ చౌరస్తాలో కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగ, కౌశిక్ రెడ్డికి మద్దతు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రశ్నిస్తే సీఎం రేవంత్ రెడ్డి హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టాలని చూస్తే భయపడే ప్రసక్తి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని అన్నారు. ఆరు గ్యారంటీలు ఆటకెక్కాయని, రైతు రుణమాఫీ 50 శాతం కూడా పూర్తి కాలేదని ఆరోపించారు. రైతు భృతి 15వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు హామీల ఆశ చూపి మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుల కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాధ ముత్యరాజు, ముక్క రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, కేసిరెడ్డి లావణ్య, ఆలేటి సుశీల, సీనియర్ నాయకులు వర్ధినేని రవీందర్రావు, ములుగు పూర్ణచందర్, కొండ్ర నరేష్ ఇమ్రాన్, అన్వదుల్లాఖాన్, పంజాల శ్రీధర్, సతీష్, కోయాడ శ్రీదేవి కమలాకర్, దాసరి తిరుపతి, ప్రతాప కృష్ణ, అన్నయ్య లింగం, వివేక్, మేడిపల్లి వివేక్, ముక్కపెల్లి రమేష్, దిల్ శీను, మొలుగు శీను, బొంగోని సంతోష్, ఒంగోని సంతోష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్మికునికి న్యాయం జరిగేలా పోరాడుతా..!

## యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా బసంత నగర్ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ప్రతి కార్మికునికి న్యాయం జరిగేలా పోరాడుతా అని ఫ్యాక్టరీ పర్మినెంట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం 21 మంది కార్మికులకు పర్మనెంట్ ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను కార్మికుల పక్షపాతిని నిత్యం కార్మికుల సంక్షేమం కోసం పాటుపడతాయని అన్నారు. ప్రతి కార్మికునికి న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్లాంట్ హెడ్ శ్రీనివాసరెడ్డి, ఏవీపీ మరియు ఐ ఆర్ ఫ్యాక్టరీ మేనేజర్ పార్థసారథి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పరిషవేన శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ యాదవ్, క్లబ్బు కార్యదర్శి పోతుల ప్రసాద్, పుప్పాల రమేష్ ఈదునూరు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఉద్యోగులకు అవగాహన

**గోదావరిఖని, జనం సాక్షి:** ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆదేశాల మేరకు రామగుండం ఏరియా హాస్పిటల్ డి వై సి ఎం ఓ డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో శనివారం జిడికె 11వ గని వద్ద ఉద్యోగులు ఆరోగ్యంగా జీవించడం కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలగురుంచి డాక్టర్. కే. పద్మ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కే. పద్మ మాట్లాడుతూ హెచీమ్స్ వైరస్, బీపీ, మధుమోహం లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. సీతల పానీయాలు, మద్యం సేవించడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది అని చెప్పారు. తాజా పళ్ళు కూరగాయలు బీన్స్ వంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవాలి. ధూమపానం మరియు మద్యపానానికి దూరంగా ఉండాలి. ఈ కార్యక్రమంలో జిడికే 11వ గని మేనేజర్ బి. మల్లేశం , గని సేఫ్టీ ఆఫీసర్ ఏం.మల్లేష్ ,సంక్షేమ అధికారి రవీందర్, గని పిట్ సెక్రెటరీ నాయిని శంకర్, వాసీమక్రం వెంటిలేషన్ ఆఫీసర్ ఇతర అధికారుల, సూపర్ వైసర్ లు ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ శ్రేయస్సు కోసం కృషి

## ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు హరిప్రసాద్



**హుజూరాబాద్, జనవరి 18 (జనం సాక్షి) :** ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ శ్రేయస్సు కోసం తన వంతుగా కృషి చేస్తానని ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు తలకొక్కుల హరిప్రసాద్ అన్నారు. పట్టణంలోని శిశు మందిర్ పాఠశాలలో శనివారం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు సమావేశమై నూతన అధ్యక్షున్ని ఎన్నుకున్నారు. మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తలకొక్కుల హరిప్రసాద్ (మనిషాప్రసాద్)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ...హుజూరాబాద్ మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ శ్రేయస్సు కోసం తోడ్పాటునందిస్తూ ముందంజలో నడిపిస్తానన్నారు. తనకు ఇచ్చిన రెండు సంవత్సరాల పదవి కాలంలో సంఘం కోసం, సంఘ నియమాల కోసం పని చేస్తానని. సంఘము అభివృద్ధి కోసం కృషి చేసి మంచి పేరు తీసుకువస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి సిరి రవన్న, రాష్ట్ర సలహాదారు కె చాంద్రెడ్డి, మాజీ అధ్యక్షులు మాచర్ల రాజు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు యాకుబ్ అలీ, ప్రధాన కార్యదర్శి దూలం చిరంజీవి, శ్రీశైలం, వొడపల్లి రాజు, మధుకర్, ఎడ్ల కుమార్, భాషబోయిన రాజేష్, బింగి మురళి, రాజేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సుందిళ్ల లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న అదనపు కలెక్టర్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని సుందిల్ల గ్రామ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..స్వామివారి కృప కటాక్షములు పెద్దపల్లి జిల్లా వాసులందరికీ ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.

# గ్రామసభల ఆమోదంతోనే తుది అర్హుల జాబితా ఎంపిక



**మంథని, (జనంసాక్షి) :** గ్రామ సభల ఆమోదం తోనే ప్రభుత్వం చేపట్టబోయే 4 కార్యక్రమాలకు తుది అర్హుల జాబితాను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాలకుర్తి మండలం జీడి నగర్ గ్రామంలో జరుగుతున్న రేషన్ కార్డ్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. పథకాలకు లబ్ధిదారుల ఎంపిక సర్వే త్వరగా పూర్తి చేసి గ్రామ సభలలో రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామసభల ఆమోదం తోనే తుది అర్హుల జాబితా రూపొందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.

# అభివృద్ధి పనులు ప్రారంబించిన టిపిసిసి సభ్యుడు



**శంకరపట్నం, జనవరి 18 జనంసాక్షి:** శంకరపట్నం మండలం మెట్ పల్లి గ్రామములో మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు అయినా సీసీ రోడ్ నిర్మాణపనులకు ముఖ్య అతిధిగా టీపీసీసీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టే మధు, నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ షారుఖ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గట్టయ్య, పోచయ్య, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

## ఐఎంఏ ప్రెసిడెంట్ క్యాస శ్రీనివాస్



**గోదావరిఖని, జనం సాక్షి:** నిత్యం ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసం కాలంతో పోటీపడుతూ ఒత్తిడిలో పనిచేసే జర్నలిస్ట్ లు తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ చూపాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రామగుండం బ్రాంచ్ ప్రెసిడెంట్ క్యాస శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ లక్ష్మివాణి, మెడికల్ షాప్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా ప్రెసిడెంట్ కె.రాజేందర్ కోరారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ సభ్యుల కోసం ఐఎంఏ ఆధ్వర్యంలో సిగ్మా హాస్పిటల్ మేనేజ్ మెంట్ సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టకు బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ చెకప్, గుండెకు సంబంధించిన ఈసీజీ పరీక్ష నిర్వహించారు. సమయానికి ఆహారం తీసుకోకుండా అనేక అనారోగ్య సమస్యలతో చాలా మంది జర్నలిస్టు ఇబ్బందులకు గురవుతున్నారని, వారు కచ్చితంగా తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ పందిళ్ళ శ్యామ్ సుందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర, డాక్టర్ దుర్గాప్రసాద్, శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రెసిడెంట్ భైరం సతీష్, క్లబ్ సీనియర్ మెంబర్స్ కోల లక్ష్మన్, అల్లంకి లచ్చయ్య, జక్కం మారుతి, దయానంద్ గాంధీ, కె.చంద్రశేఖర్ రెడ్డి, కెవెస్ వాసు, జర్నలిస్టు పాల్గొన్నారు.

## సింగపూర్‌లో మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మంథని వాసులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని ప్రాంతానికి చెందిన వాసులు పలు కుటుంబాలు సింగపూర్ లో స్థిరపడగా.. సింగపూర్ లో పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును శనివారం వారు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫెర్టిలైజర్ యజమానులు గోదాములను పట్టణం బయట ఏర్పాటు చేసుకోవాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో మంథని అంబేద్కర్ చౌరస్తా లో ఎరువుల బస్తాల లారీ శనివారం ప్రమాదానికి గురి కావడం జరిగింది. ఈ సంఘటన స్థలాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ ప్రమాద సంఘటన స్థలాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ... మంథని నడి ఒడ్డున గల అంబేద్కర్ చౌరస్తాలో ఇలాంటి ప్రమాదం చోటు చేసుకోవడం చాలా బాధాకరమని అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరగలేదని అన్నారు. పగటిపూట సమయంలో భారీ వాహనాలను పట్టణం లోపలికి ప్రవేశాలు కల్పించవద్దని డిమాండ్ చేశారు. ఫెర్టిలైజర్ షాప్ యజమానులు గోదాములను పట్టణం బయట ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గతంలో మున్సిపల్ అధికారులు నాలా పైకప్పు నిర్మాణాలను నాసిరకంగా చేపట్టడం వల్ల పైకప్పు నిర్మాణాలు కూలడంతో లారీ టైర్లు డ్రైనేజీలో ఇరుక్కుపోయాయని అన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా మున్సిపల్ అధికారులు మరియు పోలీస్ యంత్రాంగం కట్టు దిట్టమని చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి



**బోధన్, జనవరి 18 ( జనంసాక్షి ) :** ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలని ఆయన అభిమానులు డిమాండ్ చేశారు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బోధన్ పట్టణంలో ఆయన అభిమానులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 50 మంది వరకు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానుల సంఘం మరియు కమ్మ సంఘం ప్రతినిధులు శివన్నారాయణ, కృష్ణమోహన్, సత్యం, శ్రీనివాస్, సిహెచ్ వి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి కార్మికులచే సంతకాల సేకరణ ప్రారంభం

### ప్రతి కార్మికుడు మెంబర్ షిప్ చేయాలి
### ఏఐటియుసిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కార్మిక వర్గం సహకరించాలి

**గోదావరిఖని, జనం సాక్షి:** సింగరేణి లో ఏడవ సారి జరిగిన ఎన్నికల్లో ఏఐటియుసి ని గెలిపించి గుర్తింపు సంఘం గా కార్మికులు ఆదరించినప్పటికిని, సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కార్మిక వర్గం యూనియన్ కు మెంబర్ షిప్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ లో ఏఐటియుసి మెంబర్ షిప్ కోసం కార్మికుల చే సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి లో ఏఐటియుసి గెలిచిన పది నెలల తర్వాత యాజమాన్యం గుర్తింపు పత్రం ఏఐటియుసి కి ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గుర్తింపు పత్రం తీసుకున్న తర్వాత కార్మకుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యాజమాన్యం కు లేఖ రాసిన మీదట యాజమాన్యం నవంబర్ 28 న కొత్తగూడెంలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారని



ఆయన అన్నారు . ఇందులో కార్మికుల ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడం జరిగిందని ఆయన అన్నారు. కార్మిక వర్గ సంక్షేమం కోసం వారి హక్కుల కోసం, సంస్థ అభివృద్ధికోసం పోరాడుతున్న ఏఐటియుసి ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కార్మికులు మెంబర్ షిప్ సంతకాల సేకరణలో పాల్గొనాలని ఆయన కోరారు. కార్మిక వర్గం ఇచ్చిన చందాలతో, మెంబర్ షిప్ తోనే యూనియన్ కార్యాలయాలు నిర్వహణా కొనసాగుతోందని, కార్యాలయాల్లో పని చేస్తున్న ఆఫీస్ సిబ్బంది కి, హెూల్ టైమర్లకు జీతాలు, అలవెన్సులు ఇవ్వాల్సి ఉంటుందని, సమావేశాల్లో పాల్గొనే నాయకులకు రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఇతర ఆఫీస్ ఖర్చులు అధికంగా ఉంటాయని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు రంగు శ్రీను, మానాల శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి, కలవేణి రాజేశ్, నేరెళ్ళ తిరుపతి, కొప్పుల లింగయ్య, పెరుమాండ్ల రమేశ్, సంపత్ రావు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రత్నాపూర్‌వాసికి అర్థశాస్త్రంలో డాక్టరేట్



**మల్లాపూర్: జనవరి18 (జనంసాక్షి) :** రత్నాపూర్ గ్రామానికి చెందిన బాస మధుకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి అర్థశాస్త్ర విభాగంలో భాగంగా "తెలంగాణలో ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ద్వారా ఆర్థిక సమ్మిళితం అధ్యయనం" అన్న అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) అవార్డు లభించింది. 2017 సంవత్సరంలో నిర్వహించిన పీహెచ్.డీ ప్రవేశ పరీక్షలో మొదటి ర్యాంక్ సాధించి, ఆ తరువాత వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన నేపథ్యంలో గురువుల ప్రోత్సాహంతో పీ హెచ్.డి పూర్తి చేశానని, అందుకు ప్రతిఫలంగా ఈ అవార్డు లభించిందని డాక్టర్ మధు శనివారం తెలిపారు. ప్రస్తుతం మెట్ పల్లి తహసీల్దార్ కార్యాలయంలో మండల సహాయ గణంక అధికారి( ఏ ఎస్ ఓ) గా విధులు నిర్వర్తిస్తున్నానని, ఇంటర్మీడియెట్ తరువాత చదువు కొనసాగలేని పరిస్థితిని ఎదుర్కొని, అవార్డును సాధించడం వల్ల "డ్రాపౌట్ టు డాక్టరేట్ – విత్ గవర్నమెంట్ ఎంప్లాయిమెంట్ " సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన జూనియర్ లెక్చరర్ల భర్తీ ప్రక్రియలో భాగంగా అర్థశాస్త్రం సబ్జెక్ట్ లో జూనియర్ లెక్చరర్ గా ఎంపికయ్యానని ఆయన హర్షం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు,,గురువులు, స్నేహితులు తదితరులు ఇచ్చిన ప్రోత్సాహం వల్లనే జీవితంలో విజయాలను సాధిస్తున్నారు



## మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించాలి

### సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య

**మంథని, (జనంసాక్షి) :** మహిళలు అన్ని విధాల తమ కాళ్లపై తాము నిలబడాలని సింగరేణి సంస్థ ఆర్జి టు సేవ అధ్యక్షురాలు వనజ వెంకటయ్య అన్నారు. శనివారం కమాన్ పూర్ మండలంలోని పెంచికలపేట గ్రామంలో మహిళల ఉపాధి కొరకు జ్యూట్ బ్యాగ్ తయారీ పై శిక్షణను ఇవ్వడం జరిగింది. ఆర్జీ–2 ఏరియా వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద స్వయం ఉపాధి పొందే శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడంలో బాగంగా శనివారం కమ్యూనిటీ హాల్ పెంచికల్ పేట్ నందు ఆర్జీ–2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత జుట్ బ్యాగ్ శిక్షణ శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్జీ2 ఏరియా సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య , ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య విశిష అతిథిగా హాజరై శిక్షణ శిభిరాన్ని ప్రారంభించారు. ఈ వృత్తి విద్య శిక్షణ ద్వారా మహిళలు వారు తయారు చేసిన ఉత్పత్తులను చిన్న చిన్న పరిశ్రమలను స్టాపించి మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు., అందుకు సింగరేణి సంస్థ మహిళలు ఆర్థికంగా స్టిర పడే విధంగా కృషి చేస్తుందని వారు అన్నారు. జుట్ బ్యాగ్ శిక్షణ ద్వారా నేర్చుకున్న విద్యలో నైపుణ్యత సంపాదించుకుని స్వయం ఉపాదిపొందే అవకాశం ఉంటుందని ఏరియా సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, శ్రీమతి లీలావతి రాముడు, పెంచికల్ పెట్ గ్రామ కార్యదర్శి తిరుపతి, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.. మహిపాల్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, పర్యావరణ అధికారి వేణు, ప్యారా మెడికల్ సిబ్బంది, న్యూ మారేడుపాక, పెంచికల్ పెట్ జుట్ బ్యాగ్ శిక్షణకు వచ్చిన మహిళలుపాల్గొన్నారు.

## గ్రామసభల ద్వారా పథకాలకు తుది అర్హుల జాబితా ఎంపిక

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**గోదావరిఖని, జనం సాక్షి:** గ్రామ సభల ఆమోదం తోనే ప్రభుత్వం చేపట్టబోయే 4 కార్యక్రమాలకు తుది అర్హుల జాబితాను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలం జీడి నగర్ గ్రామంలో జరుగుతున్న రేషన్ కార్డ్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పథకాలకు లబ్ధిదారుల ఎంపిక సర్వే త్వరగా పూర్తి చేసి గ్రామ సభలలో రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామసభల ఆమోదం తోనే తుది అర్హుల జాబితా రూపొందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. 2023-24 సంవత్సరంలో ఉపాధి హామీ కింద 20 రోజులు పని చేసి ఎటువంటి భూమి లేని రైతు కూలీల కుటుంబాలను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొదటి దశలో అత్యంత పేదలకు అవకాశం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జ్యోతి, ఎంపిడిఓ పూర్ణ చందర్ రావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.